DB14-2-2-TE

# మీ విశ్వాసము గురించి ప్రపంచము అడిగే ప్రశ్నలు- కార్యక్రమం 2.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఈరోజు జాన్ ఆంకెర్ బర్గ్ షోలో హైస్కూలు రోజుల్లో సంఘూరాధనలకు క్రమంగా హాజరయ్యే యువతలో 70 శాతం కాలేజికి లేక యూనివర్సిటీకి వెళ్లినప్పుడు క్రైస్తవ విశ్వాసంలోంచి వెనక్కి జారిపోతున్నారని, గణాంకాలు స్పష్టంగా తెలుపుతున్నాయి. విశ్వాసంలో పెరిగిన వీరు దాన్ని ఎందుకు వదిలివేస్తున్నారు? యూనివర్సిటీలో చేరగానే తాము యిప్పుడు సండేస్కూల్లో లేమనే సంగతిని విద్యార్థులు వెంటనే గ్రహిస్తారు. యేసు ఎవరనే విషయాన్ని, క్రైస్తవ్యం ఎలా ప్రారంభమయిందనే అంశాన్ని ప్రొఫెసర్లు ప్రశ్నిస్తుంటారు. యేసు మృతుల్లోంచి లేచాడని ఎలానమ్మడం? బైబిలు ఎలా రూపొందింది? బైబిల్లోని సమాచారాన్ని మనం నమ్మవచ్చునా?

జ్ఞానయుక్తమైన అనుమానాల వలన తమ విశ్వాసాన్ని వదిలి వేశామని 32 శాతం క్రైస్తవ విద్యార్థులన్నారు. విశ్వసించడంపైన వారినిప్పుడు నమ్మకం కలగడం లేదు. జవాబు చెప్పలేని ప్రశ్నలు చాలా ఎక్కువగా ఉన్నాయని వారు తలుస్తున్నారు.

యేసు నిజమైన దేవుని కుమారుడని తాము నమ్మడం లేదని 63 శాతం యువక్రైస్తవులన్నారు.

యేసు పునరుత్థానుడయ్యాడని తాము నమ్మమని 51 శాతం ప్రజలన్నారు.

68 శాతం పరిశుద్ధాత్మ ఉన్నాడని నమ్మమని చెప్పారు.

కేవలం 33 శాతం, తాము పెద్దైన తర్వాత తమ జీవితాల్లో చర్చికి ముఖ్యత్వం ఉంటుందన్నారు.

ఐతే ఈ ఆలోచనల్ని మార్చగలము. క్రైస్తవేత్తర యూనివర్సిటీలో చేరినప్పుడు నా మనసులోని విశ్వాసాలన్ని సవాలు చేయబడిన సంఘటన నాకు గుర్తున్నది. కనుక, విశ్వాసంలోంచి పడిపోకుండా ఉండేందుకు మీ

బిడ్డలు యూనివర్సిటీలో చెరక ముందు నేర్చుకో వలసిన సంగతులని, ఈ కార్యక్రమంకు పేరు పెట్టాను. ఈ కార్యక్రమం కేవలం విద్యార్ధులకే కాదు, క్రైస్తవేత్తరులతో కలిసి ఉన్న ప్రతీ క్రైస్తవునికీ అవసరం.

ఈనాటి అంశాన్ని చర్చించే అతిధి డా. డార్రెల్ బోక్ ఈయన నేడు దేశంలో యేసు చరిత్రను బోదించే పండితులలో ముఖ్యుడు, ప్రపంచ వ్యాప్తంగా లోకా సువార్తను అపోస్తలుల కార్యాలను బోధించే పండితుల్లో ఒకరు. డల్లాస్ థియోలాజికలు సేమినరీలో కొత్తనిబంధన అధ్యయనాలను బోధించే సీనియరు ప్రొఫెసరు. 30 పుస్తకాలను రచించారు. ABC, CNN, FOX, Discovery చానళ్లలో ప్రసంగించారు. ఈ జాన్ ఆంకేర్ బర్గ్ ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొమ్మని ఆహ్వానిస్తున్నాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి స్వాగతం. మీ కుమార్తెను, కుమారుణ్ణి క్రైస్తవేత్తర కాలేజీకి, యూనివర్సిటికి పంపించినప్పుడు, అక్కడి ప్రొఫెసర్లు వారికేమి నేర్పిస్తారనే అంశాన్ని గురించి చేర్చిస్తున్నాం. దేవుణ్ణి గురించి ఏం నేర్చుకుంటున్నారు? యేసును గురించి ఏం నేర్చుకుంటున్నారు? బైబిలుతో మన సంబంధాన్ని గురించి ఏం నేర్చుకుంటున్నారు? దీన్ని మీరు తప్పక తెలుసుకోవాలి. మేము ప్రస్తావీస్తున్న ఈ ప్రశ్నలకు జవాబు నెలా చెప్పాలో ఈ విద్యార్ధులు తప్పక తెలుసు కోవాలి. లేకుంటే వారు విశ్వాసాన్ని కోల్పోతారు.

కాలేజీలో అడగబడుతున్న ప్రశ్నలలో ఒకటి బైబిలు మనకు ఎలా లభించింది? ఈ లేఖనం అనగా ఏమిటి? మరికొంచంలోతుగా వెళితే, కొంచం వెనక్కెళ్ళి చెబుతాం. మీకు యేసు ఉన్నాడు, పాత నిబంధన ఉన్నది. యేసు క్రీస్తు మరణం తర్వాత ఆ కాలపు యూదులు మన వద్ద పాత నిబంధన గ్రంధం ఉన్నది కదా అనుకున్నారు. అపోస్తలులు వ్రాసిన పత్రికలు, వారి పుస్తకాలు కీస్తు మరణించిన తరువాత ఆది క్రైస్తవులు, పౌలు వ్రాసిన పత్రికలు, పౌలు వ్రాసిన పుస్తకాలు, పేతురు పత్రికలూ, యోహాను సువార్త, లూకా, పాత నిబంధనలోని లేఖనంతో సమానమని ఎప్పుడు తలంచారు. ప్రజలారా, విమర్శకులైన పండితులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు యేసు మరణం తర్వాత ఏం జరిగిందనీ, క్రొత్త నిబంధనలోని 27 పుస్తకాలను గురించి ఏం చెయ్యాలనీ, రకరకాల అభిప్రాయాలను తెలిపారు. డార్రెల్, విమర్శకులు చెప్పిన కొన్ని అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

**డా. డారెల్ బోక్:** పాత నిబంధన పుస్తకాలను గురించి యూనివర్సిటీ ప్రాంగణంలో రాజకీయమైన చర్చలు కొనసాగుతుండగా, సంఘంలో వారి వర్గానికి తగినట్లుగా, వారి అభిప్రాయాలను, వేదాంతాన్ని ప్రతిఫలించే పుస్తకాలను ఒక వర్గం ఎంపిక చేసింది. విమర్శక పండితునికి, ఇల్లాంటి పలువురు విమర్శకులకు ప్రధమ శతాబ్దాలలో రకరకాల సిద్ధాంతాన్ని కాపాడే కోటగా వారీ సిద్ధాంతాన్ని నిర్మించారు.

ఈ పద్ధతి రెండవ శతాబ్దపు చివరి కాలంలో వచ్చిన ఇరేనియసుకు ఆపాదించబడుతున్నది. ఐతే, ఈ విషయంలో డాన్ బ్రౌన్ చెప్పిన సిద్ధాంతం ప్రజల మధ్య అధిక ప్రాధాన్యతను పొందింది - అనగా ఇదంతా నాలుగవ, ఐదవ శతాబ్దాల చివర్లో వచ్చిన విశ్వాసాల ఫలితా మని అతడున్నాడు.కనుక, ఇది ఆ తరువాత చాలా కాలానికి వచ్చి యుంటుంది.

ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని తొక్కివేసేందుకు రాజకీయపరంగా వచ్చిన సిద్ధాంతమై ఉంటుంది. కనుక ఇది పెద్ద రాలకీయ యుద్ధంలో ఒక భాగం.

వారిక్కడ ఏమంతున్నారంటే - గుర్తించుకోండి, చరిత్రలో సూచించబడిన కొన్ని అంశాలను గురించి మన మిక్కడ మాట్లాడుకుంటున్నాం. తర్వాత దాన్నొక మలుపు తిప్పారు. ఆది కాలంలో, సువార్తల రచయితలు ఒకరి నొకరు నేరుగా అడహరించుకోలేదన్నారు. రెండవ శతాబ్దపు ప్రారంభంలో పండితులు కూడా క్రొత్త నిబంధన గురించి మాట్లాడలేదన్నారు. పౌలు ఇలా చెప్పాడు, సువార్త ఇలా చెప్పింది, లాంటి మాటల్నే చూస్తున్నాం. రెండవ శతాబ్దంలోని పుస్తకాల్లో ఒకటి రెండు సువార్తలు ఉండవచ్చు. ఒకటి, రెండు పౌలు పత్రికలు కనపడవచ్చు. క్రొత్త నిబంధనలో ఆ ఆదికాలంలో అప్పటికి ఇంకా, 27 పుస్తకాలు బైబిలులో చేర్చబడలేదు. కనుక, బైబిలును బాధించే సంఘాలలో అప్పటికింకా బైబిలే పూర్తిగా సిద్ధంచేయబడనప్పుడు. వేదాంతాన్నెలా బోధించారని నేను ప్రశ్నిస్తుంటాను. ఆ కాలపు పరిస్థితి అలాగుండేది.

కనుక వారు దీన్ని గురంచివాదిస్తుండేవారు దీనిలో కొంత రాజకీయ ముండేది. కనుక ఇక్కడొక ప్రశ్న వచ్చింది. లేఖనాన్ని గురించిన అవగాహన ఎక్కన్నుంచి వచ్చింది? మరి, ఏవిధానంలో ఈ పుస్తకాలు ఉన్నత స్థానానికి లేవడం మొదలైయింది? శిష్యులు వ్రాశిన పరికలలో కొన్ని దేశమంతా ప్రయాణం సాగిస్తూ అనేక సంఘాలలో ప్రజల ఎదుట చదవ బడుతున్నాయి. తన పత్రికలను కొన్ని సంఘాలలో చదివినట్లుగా పౌలు చెబుతున్నాడు. పౌలు రచనలపట్ల ప్రజలు గౌరవం చూపుతున్నారు. పౌలు, తన పత్రికలలో తాను చెప్పిన బోధలను సందేశాలను పట్టించుకోని కొందరు ప్రజలను గద్దిస్తూ తన ఉపదేశాన్ని వారు నిర్లక్ష్యంచేస్తే వారికి కీడుకలుగుతుందని హెచ్చరిస్తున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ, దీని రెండు ఉదాహరణలనిద్దాం, ఎందుకంటే ఈ ఉదాహరణలు క్రొత్త నిబంధాన్ పత్రికలలో నుండి, పుస్తకాలనుండి వచ్చినవి. ఐతే దీన్ని దైవావేశమువలన కలిగిన పరిశుద్ధవాక్యమని, నేరుగా పరలోకంలోనుండి దిగివచ్చినందున మీరిలాంటి ప్రశ్నలు అడగకూడదని మేము చెప్పడం లేదు. సమాచారాన్ని అందజేస్తున్నాము. ఆ కాలంలో జీవించిన క్రైస్తవుల ఆలోచనలు, వారు నమ్మిన విశ్వాసాలను గురించి, పండితుల పరిశోధనలలో మనకు లభించిన సమాచారమిది. ఆ సమాచారాన్ని తీసుకుని, వారి పుస్తకాలను పరిశీలించి, ఆ యా సంగతులను తెలుసుకున్నాం. వారెం చెప్పారో గమనిద్దాం. మొదటి పేతురు 1:23-25. పేతురు చెబుతున్నాడు, "మీరు, అనగా క్రైస్తవులు, క్షయ బీజము నుండి కాక, శాశ్వతమగు జీవము గల దేవుని వాక్యమూలముగా అక్షయబీజము నుండి పుట్టినవారు. సర్వ శరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డి పువ్వువలె ఉన్నది. గడ్డి ఎండును,దాని పువ్వును రాలును. ఐతే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును". తర్వాత చివరగా చెప్పాడు, "మేకు ప్రకటింపబడిన సువార్త ఈ వాక్యమే" పెతురిక్కడ ఏమంటున్నాడు?

**డా. డారెల్ బోక్:** చూడండి. ఇది చాలా ముఖ్యాంశం. నేను గంతులేస్తూ దీని ప్రాధాన్యతను మీకు వివరించాలనుకుంటున్నాను. యేమని గమనించాం? మనం మాటలకు చెందినా సంస్కృతిలో ఉన్నాం. అనగా నోటి మాటలతో సందేశాన్ని బోధించడం. సువార్తను గురించి బాధించబడుతున్న సందేశాన్ని మనం దేవుని వాక్యమని

చెబుతున్నాం. దేవుని వాక్యం లేఖన రూపంలో బైబిలులో లిఖింపబడిన దాని మనం తెలుసుకుంటున్నాం. ఐతే ఇక్కడ దేవుని వద్దనుండి మనకు అందించబడి మనకు నేర్పించబడి బోధింప బడుతున్నది, పేతురు ఆ సంగతిని చెప్పాడు. ఇతర రచయితలు కూడా అదే చెప్పారనేందుకు నిదర్శనాలున్నాయి.

అపోస్తలులు తమసందేశాలను సాక్ష్యాలను నోటి మాటల ప్రసంగాలలో అనేక ప్రాంతాలకు వెళ్లి ప్రజల ముందు బోధిస్తుండేవారు. ఆ తర్వాత క్రొత్త నిబంధన ఎలా వచ్చిందంటే, ఈ అపోస్తలులు ఒక్కొక్కరుగా చనిపోతుండగా, బోధించేందుకు ఎవ్వరూ లేరు, వారు బోధించిన సంగతులను, దేవుని వాక్యంగా నిర్ణయించి పుస్తకంలో చేర్చగా, అది క్రొత్త నిబంధనగా పిలువ బడుతున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** పౌలు, పేతురు, లేక యోహానులు బోధించినది దేవుని లేఖన మని తలంచడం. మనకు విభ్రాంతినీ కలిగించే ఆలోచన వారేమంటున్నారో చూడండి.

**డా. డారెల్ బోక్:** లేఖనం రావడానికి ముందే వచ్చిన లేఖనం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నిజమే అపోస్తలుల కార్యములు 18:11 పౌలును గురించి చెబుతున్నది, "అతడు, పౌలు, వారి మధ్య వాక్యము బోధించుచు, ఒక సంవత్సరము ఆరునెలలు కొరింధులో నివసించెను". మరల అపోస్తలులకార్యములు 13:46 "అప్పుడు, పౌలును, బర్నబాయు ధైర్యముగా ఇట్లనిరి; దేవుని వాక్యము మొదట మీకు చెప్పుట అవశ్యకమే". దీన్ని మీరు వివరించండి.

**డా. డారెల్ బోక్:** చూడండి, లూకా చెప్పిన పదజాలపు సాక్ష్యాన్నే పౌలు బర్నబాలు కూడా వాడుకుంటున్నారు. అపోస్తలుడు పౌలు స్వయంగా చెప్పిన ఈ అంశాన్ని కొద్ది సేపైనా తర్వాత నేను మీకు చూపిస్తాను. కనుక నోటి మాటలలో వచ్చిన ఈ దేవుని వాక్యసందేశం, లేఖనాలలో చేర్చబడుటయేకాక, ఈ సంగతిని ధృవీకరించే సాక్షులు ఆది సంఘంలో పలువురు కనబడుతున్నారు. పేతురు ఉన్నాడు, లూకా కూడా సాక్షియే. కొద్ది సేపైన తర్వాత పౌలును గురించి చెబుతాను. యోహాను కూడా ఈ అంశంలో ఒక శాక్షిగా ఉన్నాడు. కనుక, ఇక్కడేం చేస్తున్నామంటే, ఆ కాలపు సంఘంలో ఉన్న ప్రధాన వేదాంత సిద్ధాంతాన్ని గురించి మునుపే చెప్పాము. ఆ ప్రధాన వేదాంతంలోని ముఖ్యమైన సిద్ధాంతం ఇది. సువార్త సందేశం ప్రకటించబడుతున్నప్పుడు దేవుని వాక్యం ప్రజలకు అందుతుందనే అంశం. ఈ ప్రధాన వేదాంతం ముందుకు నడిపిస్తున్నది. ఇక్కడ క్రొత్త నిబంధన గ్రంధం ప్రధాన వేదాంతానికి సాక్ష్యంగా ఉంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే ప్రకటన గ్రంధంలోని అపోస్తలుడు యోహానును గమనిద్దాం. అందరూ ప్రకటన గ్రంధంలో కనీసం మొదట రెండు అధ్యాయాలనైనా చదివి ఉంటారు. మొదట అధ్యామలో అపోస్తలుడు యోహాను ఇలా చెబుతున్నాడు "మీ సహోదరుడును, యేసును బట్టి కలుగు శ్రమలలోను రాజ్యములోను సహనములోను పాలివాడనునైన యోహానను నేను. దేవుని వాక్యము నిమిత్తము ... ... పత్మాసు ద్వీపమున పరవాసినైతిని (ఎందుకు?)"

**డా. డారెల్ బోక్:** సువార్త బోదిస్తున్నందున శిక్షకు గురి అయినాడు. ఆ వాక్యం చెబుతున్న సంగతి యిదే. మానవాళిని విమోచించేందుకైన దేవుని ప్రణాళికను అతడు మనకు వివరిస్తున్నాడు. దైవసందేశాన్ని బోధించినందున, శిక్షగా పత్మాసు దీవికి తరలించబడి అక్కడ ప్రకటన గ్రంధాన్ని రాశాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** డార్రెల్, అపోస్తాలుడు పౌలు ఒక చక్కని మాట చెబుతున్నాడు. మొదటి తిమోతీ 5 లో - "నూర్చెడి ఎద్దు మూతికి చిక్కము వేయవద్దు అని లేఖనము చెప్పుచున్నది" ఇది పాత నిబంధనలోని వచనం. పనివాడు తన జీతమునకు పాత్రుడు. ఈ వచన్నాన్ని లూకా సువార్తలో మనం చూడగలం.

**డా. డారెల్ బోక్:** లేదా ఆ పారం పర్యం ఆధారంగా యేసు క్రీస్తు బోధిస్తున్నాడు. ఈ రెంటిలో ఒకటి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను, అతడు ఏ ఉద్దేశంతో దీన్ని చెప్పాడో వివరించండి.

**డా. డారెల్ బోక్:** చూడండి, ఇక్కడ అతడు పాత నిబంధన లేఖనాల్ని, యేసు చెప్పిన అంశాలతోటి పోల్చి మనకు వివరిస్తున్నాడు. లూకా తన సువార్తలో యేసు చెప్పిన సంగతులను లేఖనాలతో కలుపుతున్నాడు. ఇక్కడ ఒక హెచ్చరిక చూస్తున్నాను. పౌలుకు సంబదించి ముందు కాలానికి చెందినా వచన మిడి. పౌలు మొదటి తిమోతీ పత్రిక వ్రాయలేదని జవాబు వస్తుంది. నాస్తికులు కూడా ఇదే మాట చేబుతునారు. ఇప్పుడు మరొక చర్చ మొదలౌతుంది. సరే, వాదన కోసం పౌలు, మొదటి తిమోతీ పత్రిక వ్రాయలేదని అనుకుందాం. ఐనప్పటికీ మొదటి శతాబ్దపు సాక్షులు, పాత నిబంధన లేఖనాన్ని, క్రొత్త నిబంధననూ, లేక యేసు చెప్పిన దేవుని వాక్యాన్ని ప్రక్కప్రక్కనే ఉంచితే, రెండిటికీ సమాన అధికార మున్నాడని తెలుస్తుందని చెప్పారు. వాటినే లేఖనాలని చెబుతున్నాం. గ్రంధస్తం చేయబడిన ఈ వాక్య భాగం ఆది సంఘంలో వాడుకలో ఉన్న పారంపర్యాచారాలను క్రింది తరాలకు అందజేయబడిన పద్ధతులను మనకు తెలుపుతున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ, సరే ప్రజలారా, ఆది కాలంలో ఉన్న ప్రజలతో ఆసంగతులను నేరుగా కనులతో చూచినా సాక్షులు చెప్పిన అంశాలను వినండి. ఆ అపోస్తలులు ఇలా చెబుతున్నారు. "ఇది లేఖనంతోటి సమానమైనది. ఇది దేవుని వాక్యమని చెబుతున్నాం". క్రొత్త నిబంధన వ్రాయబడిన పత్రికలూ, ఆది క్రైస్తవులు విశ్వసించి, చెప్పిన సంగతులను, ఆధారాలతో వివరించే, మనకు దొరికిన పుస్తకాలలో పురాతనమైనవి, అంతకంటే వెనక్కి వెళ్ళలేము. కనుక డార్రెల్ గలతీ పత్రికలో పౌలు వ్రాశిన వచనాన్ని గమనిద్దాం. ఈ పత్రిక ఎప్పుడు వ్రాయబడింది?

**డా. డారెల్ బోక్:** గలాతియలోని ఏ ప్రాంతాన్ని గురించి పత్రిక వ్రాయబదడినదనే చర్చ ఉన్నది. 50 లలో వ్రాయబడిందేమో. 50 దశకం ప్రారంభంలో.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ, కనుక యేసు తర్వాత ఇరవై ఏండ్లకు ఇది వ్రాయబడింది. గలతియాలోని ప్రజలను హెచ్చరిస్తూ పౌలు ఈ మాటలను వ్రాశాడు.

"క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచినా వానిని విడిచి, భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరుగుత నాకు ఆశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదు గాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవార పరచువారు కొందరున్నారు". తర్వాత "మేము ప్రకటించిన సువార్తకాక మరొక సువార్తను, మేమైనను, పరలోకపు దూతయైనను మీకు ప్రకటించినచో అతడు శాపగ్రస్తుడగును గాక". మొదటి సారి వారికి అర్థం కాకపోతే, అతడు మరల చెప్పాడు, డార్రెల్, సువార్త సందేశాన్ని గురించి ఎందుకు అలా చెప్పాడు?

**డా. డారెల్ బోక్:** అపోస్తలులు చెప్పిన సువార్త సందేశము, తాను చెప్పిన సువార్త సందేశము ఒకటేనని పౌలు ఈ భాగంలో వాదిస్తూ ఉన్నాడు. సువార్త మారలేదు ప్రధాన వేదాంతం లోంచి పైకి వచ్చిన సిద్ధాంతాన్ని గురించిన చర్చను మనమిక్కడ చూస్తున్నాము, ఐతే వివిధ రచయితలు వ్రాశిన పుస్తకాలలో ప్రధాన వేదాంతంలో దాగి ఉన్న అనేక మర్మాలను ఈ రచయితలు వెలికి తేవడం గమనించ గలము. ఐతే ప్రధాన వేదాంతం మారదు. అందుకనే, మనం గత అంశాలను గమనిస్తే, సంస్కారాలను ఆచరిస్తూ ప్రభువు బల్ల వద్ద కూర్చుని ఉన్నప్పుడు యేసు వచ్చు వరకు ప్రభువు మరణమును ప్రకటించు చున్నారు. అందుచేతనే, బాప్తీస్మం పుచ్చుకున్నప్పుడు దైవాత్మ ఇచ్చు నిత్యజీవమనే వరాన్ని మనం అందుకోవడానికి, పరిశుద్ధాత్ముని ద్వారా మనం శుద్ధీకరించబడి కాదుగా బడతాము. సువార్త అనగా ఇదే.

ఇది యేసు క్రీస్తూ మూలంగానే వస్తుంది. పాపానికి మరణించడం వలన మాత్రమె కాదు. ఈ మరణం వలన నీవు శుద్ధీకరించబాడగా, దేవుడు నిన్ను పూర్తిగా మార్చివేసి నీవాయనతో కలిసి నడిచేవిధంగా చేస్తాడు. కనుక, ఏ మార్పూ లేని ప్రధాన వేదాంతాన్ని మనం ఇక్కడ చూస్తున్నాము. ఐతే ఈ చర్చకు అంతమే లేదు, ఎందుకంటే సువార్త లోతైనది. ఐతే ప్రధాన వేదాంతం మొదటి నుంచి ఉన్నది. అది ఎన్నడూ మారదు. ఇక్కడ ఒక సమస్య ఉన్నాడని పౌలు గుర్తిస్తున్నాడు గాని - సువార్తను వేరు విధంగా చూపించాలని, సువార్తను కొంచం వ్యతిరేకంగా చూపించాలని ఆ కాలంలో కొందరు వ్యతిరేకులు ప్రయత్నిస్తున్నారు- అతడంటున్నాడు, "మీరు నా బాధల్ని వింటున్నారు, యేసు క్రీస్తుతో కలిసి నడిచి, మాట్లాడిన అపోస్తలులతో మీకు సంబంధమున్నట్లైతే, ఇదే ఆ సువార్త"

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను, గలతీ పత్రికలో వారిని గద్దిస్తున్నాడు, ఎందుకంటే వారు దారి తప్పిపోతున్నారని, మొదటి సారి అతడు వారని హెచ్చరించాడు. వారిని వెనక్కు తెస్తున్నాడు. కొరింధీ సంఘంలో కూడా అతడు మళ్ళీ ఇదే పనిని చేశాడు. మొదటి కొరింధీ 15లో చేబుతునాడు. యాబై ఐదులో ఈ పుస్తకం అంగళ్లోకి వచ్చిందన్నాడు. యాబైలో ప్రజలకు బోధించిన సంగతినిక్కడ చెబుతున్నాడు. కనుక, యేసు నుండి ఇరవై ఏండ్లు దాటిపోయాం. "సహోదరులారా నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియ పరచుచున్నాను. దానిని మీరంగీకరించితిరి. దాని యందె నిలిచి యున్నారు. ఈ సువార్త వలన రక్షణ పొందుదురు".

**డా. డారెల్ బోక్:** అంతే కాక. ఇతడు ఇక్కడ ఏమంటున్నాడంటే, ఇది పౌలు యొక్క సువార్త కాదు. పారంపర్యంగా అతడు అందుకున్న సువార్తను. ఇప్పుడు ఇతరులకు అందిస్తున్నాడు. ఇతర అపోస్తలులకు చెబుతున్నాడు. నేరీక్షణకు పునరుత్థానమే ముఖ్యమైనదనే ఈ ఆలోచనను, ప్రధాన వేదాంతంగా పదిహేనవ అధ్యాయంలో మరింత వివరంగా సమర్థిస్తూ ఉన్నాడు. కనుక, యేసును మృతులలోంచి లేపి ఆయన నీతిమంతుదని దేవుడు నిరూపించాడనే ఆలోచన - మొదటి కొరింథీ పత్రికలో రెండవ ఆడాముగా చూపించబడినట్లుగా - సృష్టిని అయోమయంలో పడవేసినదాన్ని మార్చివేసి, అలామార్చడంద్వారా, ఆ గందరగోళంలోంచి బైటపడే అవకాశాన్నివ్వడం - ఈ రక్షణలో క్రీస్తు దీనినే అందజూపుతున్నాడు. అతడు దీన్ని గురించే చెబుతున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** దీన్ని గురించి చర్చిస్తూ - ఈ విశ్వాసం మారిందా? ఈ సిద్ధాంతం మారిపోయిందా? క్రీస్తును గురించిన ఆ మొత్తం కదా కల్పితమైనదా? లేదు లేదు. ఆది, సాక్షులు ఇది మొదటి నుంచి ఉన్న అంశాలనుండి తీసుకున్నదాని చెప్పారు ఒకే అంశాన్ని వేర్వేరు విధాలుగా చెప్పారన్నారు. యూదా ఉన్నాడు, యాకోబు సహోదరుడు, నిజానికతడు యేసు సహోదరుడు. యూదా లేఖనంలో ఒకే ఒక పేజీ గల పత్రికను వ్రాశాడు. అతడిలా అన్నాడు, "ప్రియులారా, మనందరికి కలిగేడు రక్షణను గూర్చియే వ్రాయవలెనని ప్రయత్నిస్తుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధనిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చినదని చెప్పాడు" దీన్ని 65లో వ్రాశాడు ఒకరు అన్నారు. 80లో రాశాడని కొందరన్నారు. 80లో నైనా సరే విశ్వాసం ప్రకటించబడింది, మిత్రమా! దానిని, వారు ఆదరించాలని ఎదురు చూశాడు.

**డా. డారెల్ బోక్:** ఔను, మనకు క్రొత్త నిబంధనలో కూడా ఉన్న అంశాలని బట్టి ఇక్కడ ఏం జరుగుతున్నదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇక్కడ ప్రధాన సిద్ధాంతం ఉన్నాడని మేము వాదిస్తున్నాము. ఈ సిద్ధాంతం అపోస్తలులు, యేసు బాధలకు ఇక్కడ అపోస్తలులే సాక్షులు. బోధ ఉన్నది అది మారదు. ఐతే మనం క్రొత్త నిబంధనలో ఏం చూస్తున్నామంటే, ఆ పుస్తకాల్లో ఏం చూస్తున్నామంటే, ఈ ప్రధాన సిద్ధాంతం ఏమిటని ప్రజలు తలుస్తున్నారు. ఇదెక్కన్నుంచి వచ్చింది, దేవుని గురించి, రక్షణను గురించి యేమని చెబుతున్నది. యేసును గురించి ఆత్మను గురించి ఏం చెబుతున్నది, లోకాన్ని గురించి, ఇశ్రాయేలును గురించి ఏం చెబుతున్నది, భవిత గురించి ఏం చెబుతున్నది? ఇలాంటి అంశాలు.

చూడండి, ఆ కిరణాలు అన్నిదిశలకు ప్రసరిస్తూ ఉన్నాయి. క్రొత్త నిబంధనలో మనం చూస్తున్న అంశాలు, అభివృద్ధి అని పండితులు చెబుతున్న అంశాలు, అభివృద్ధి అని పండితులు చెబుతున్న అంశాలు - ఈ ప్రధాన సిద్ధాంతంలోని విషయాలను ఆధారము చేసుకుని ఉన్నాయి. ఔను. ప్రధాన సిద్ధాంతంలోంచి వస్తున్న కొన్ని సంగతులను రచయితలను గురించి ఇతర రచయితలు రాశారు. వివిధ కోణాలలోంచి వారు దీనిని చూశారు. దీనికి ఉదాహరణ, విశ్వాసం, క్రియల్ని గురించిన యాకోబు, పౌలుల రచనలు, పౌలు ప్రశ్న లోనికి దేని ద్వారా రాగలం? విశ్వాసంద్వారా, యాకోబు వెనక్కి చూసి చెప్పాడు: కొంతకాలం తర్వాత విశ్వాసం ఎలా గుంటుంది? ఫలితముంది. ఔను వారిద్దరిలో అనంగీకరమనేది లేదు. వేర్వేరు కాలపరిమితుల్లోంచి దాన్ని చూశారు.

బెదాభిప్రాయాలుంటాయి. ఒక్కొక్కరికి ఒక్కొక్క అభిప్రాయముంటుందని మీరు అనుకోవాలనేది నా ఉద్దేశంకాదు. లేదు, దానికి లోతున్నది ఆ లోతులో పండితులు కనుగున్న అంశాలలోని వేర్వేరు సంగతులు ఉన్నాయి. కొందరు కొన్ని సంగతులకు ప్రాధాన్యతనిస్తే కొందరు ఇతర అంశాలకు ప్రాధాన్యత నిచ్చారు. ఇటువంటి అభివృద్ధిని గురించి క్రొత్త నిబంధనలో మీరు చూడగలరు. ఐతే ఇదంతా ఈ ప్రధాన సిద్దాంతంలోనుండి, ఈ కేంద్రంలో నుండి బైటకొస్తున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ, మనం మాట్లాడుతున్న ప్రసంగాంశం ఇదే ప్రధాన వేదాంతం పరిశుద్ధులకు అందజేయబడింది.

**డా. డారెల్ బోక్:** మీరన్నది నిజమే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** యూదా కూడా దీన్ని గురించి పద్నాలుగు వచనాల తర్వాత రాశాడు. "ఐతే ప్రియులారా, మన ప్రభువైన యేసు క్రీస్తు అపోస్తలులు పూర్వమందు మీతో చెప్పిన మాటలను జ్ఞాపకము చేసికొనుడి" కనుక అపోస్తులులకిక్కడ ముఖ్యంగా వారు చెప్పిన సంగతి, లేఖనం.

**డా. డారెల్ బోక్:** క్రొత్త నిబంధన కాలంలో ఏం జరుగుతున్నదంటే, మన అపోస్తలులు చనిపోతున్నారు. నోటి మాటల ద్వారా సువార్త సాగిపోయేందుకు అవకాశం తగ్గిపోతున్నది. వారి సాక్ష్యాలను వ్రాత ప్రతులలో రాసి ఉంచాలనుకున్నాం. కనుక అపోస్తులులు, మత్తయి, మార్కులు ఈ సాక్ష్యాలను ఆనాటి సమాచారాన్నంతటినీ సువార్తలలో వ్రాసి ఉంచారు. పేతురుకు ప్రతినిధిగా మార్కు ఉన్నాడు. మొత్త సంఘానికి అనేక విధాలుగా ప్రాతినిధ్యం వహిస్తూ లూకా ఉన్నాడు. మన సువార్తలు అక్కడినుండే పుట్టుకు వచ్చాయి. పౌలు బోధించిన సంగతులను, చూసిన విషయాలను తన సాక్ష్యాలను పౌలు తన పత్రికలలో రాశాడు. అపోస్తులులలో ఒకరు పేతురు యొక్క బోధలను అనుభవాలను గురించి వ్రాశాడు. యోహాను కూడా తన అనుభవాలను గురించి రాశాడు. హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో కొన్ని సంగతులకు కర్త ఎవరో తెలియదు గాని అవికూడా దీనిలో చేర్చబడ్డాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మనం చేసిన ప్రోగ్రాముల్ని సంగ్రహంగా చెప్పండి. యేసును గురించి మనం చెబుతున్న సమాచారం సువార్తను గురించిన సందేశం, విద్యార్ధులకు నమ్మకాన్ని కలిగించాలి, లేఖనం లభించిన విధానం గురించీ పునరుత్థానం గురించీ చెప్పండి.

**డా. డారెల్ బోక్:** ప్రధాన వేదాంత మనేది ప్రారంభదశనుండి ఉన్నాడని మేము గట్టిగా వాదిస్తూ బోధిస్తున్నాము. ఆది సాక్ష్యాలన్నిట్లో అది కనిపిస్తుంది. ఆది సాక్ష్యులు, వారి సిద్దాత పరమైన కధనాలతో వారి పాటలతో, వారి సంస్కారాలతో, సంఘటనలు జరిగిన కాలానికి అవి వ్రాయబడిన కాలానికి, మధ్యన ఉన్న విరామాన్ని కచ్చితంగా తెలుపు తున్నారు. వారికి, ఒకర్తో, ఒకరికి సంబంధం ఉన్నది. యేసు పరిచర్య, అపోస్తలుల బోధలు అక్కడ

కలుసుకుంటున్నాయి. దీన్నే మేము చెబుతున్నాము. ఇది నమ్మదగిన వివరణ. ఔను కొన్ని సంగతుల్ని నొక్కి చెప్పడం వలన లేఖనమ్లో కొన్ని మార్పులు తెలుస్తున్నాయి. యేసు చెప్పిన మాటలలోని అంతరార్థం అన్ని దిశలకు పాకి, లోతైన భావం కలిగి ఉండుటయే దీనికి కారణం.

కనుక, మొదటి శతాబ్దంలో ఆది సంఘం, ప్రధాన సువార్త సందేశాన్ని దేవుని వాక్యమని ప్రకటించిందని మేము చెబుతున్నాము. ఈ సందేశాన్నే అవిశ్వాసులు బోధించారు. దేవుని వద్ద నుండి నేరుగా వచ్చిన ఈ శుభసందేశం, యేసు క్రీస్తు ద్వారా మీరు దేవునితోటి సంబంధంలోకి రాగలరని చెబుతున్నది, యేసుక్రీస్తు ద్వారా ఆయన మీకు క్షమాపణ నందించి సహాయపాడగలడు. కేవలం పాప క్షమాపనయే కాదు, దైవాత్మ మూలంగా ఆయన మాకిచ్చే శక్తి ద్వారా, మీరు తండ్రిని అందుకోవడానికి వీలుపడుతుంది. మీరు దేవునితో నిత్యకాలానికి కలుసుకుని నిత్యజీవాన్ని అందుకోగలరు. నిత్యజీవం కేవలం దీర్ఘకాలం మాత్రమె కాదు. ఎంతో ఉత్తమమైన కాలం నిత్యుడగు తండ్రి వద్ద నుండి వస్తుంది. మీరు సహవాసంలో మళ్ళీ కలిసి మళ్ళీ సృష్టిలోకి దేవుడు రూపొందించిన విధంగా రాగలరు. ఆదిసంఘు, దేవుని వాక్యమని చెప్పిన సువార్తలోని ముఖ్యమైన సందేశం. ముఖ్యమైన అంశం ఇదే.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఊ, ప్రజలారా! మీకు పదిహేను ఏళ్ళయినా, పాతికేల్లయినా, యాభై ఏళ్ళయినా, ఎనభై ఏళ్ళయినా, మీరు జీవితంలో ఏవయసులో ఉన్ననూ యేసు ఆయన చెప్పిన వ్యక్తియేనని సాక్ష్యం తెలుపుతున్నది. యేసు నిజంగా మృతులలోంచి లేచాడు. ఇప్పుడు సజీవుడు. ఆయన ఈ లోక రక్షకునిగా నిన్ను రక్షించ దలచాడు. జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఆయన్ను గురించి తలంచాలి. నీ రక్షకునిగా ఆహ్వానిస్తావా లేదా అనేది నిర్ణయించు కోవాలి. నిన్ను మార్చమని నీ పాపాల్ని క్షమించమని అడుగుతావా? నీవే నిర్ణయించుకోవాలి. ఇప్పుడే నిర్ణయించు కుంతావని ఆశిస్తున్నాను. ప్రజలారా,

మరిన్ని కార్యక్రమాలను చూడటానికి మా ఉచిత

ది జాన్ ఆంకర్బర్గ్ షో app

"Pray to accept Jesus Christ" @JAshow.org ను చేసుకోండి.

కాపీరైట్ 2015 ATRI.